క్లుప్తంగా

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



వీపనగండ్ల: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆదివారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మండలంలో 9.5 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలిచిన బత్తుల చరణ్‌తేజతో పాటు 9.0 జీపీఏ సాధించిన పలువురు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం



అమరచింత: ఐఎన్‌టీయూసీ మండల నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సంగెపాగు దాసును నియమించినట్లు ఆసంఘం మండల గౌరవ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ తెలిపారు. ఈమేరకు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆదివారం దాసుకు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఈ ప్రాంత బీడీ కార్మిక, కర్షకుల సమస్యలపై పోరాడుతామన్నారు. కార్యక్రమంలో తిరుమలేష్, బాలరాజ్, జానిష్మ తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడిన నక్కను కాపాడిన సాగర్‌స్నేక్ సొసైటీ



పెబ్బేరు రూరల్: మండలంలోని గుమ్మడం కొత్తతండా శివారులోని బావిలో మూడు రోజుల క్రితం నక్క పడి ప్రమాదం అంచులోకి వెళ్లింది. గమనించిన అటవీ శాఖ అధికారి రాణి ఆదివారం జిల్లా సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే అతడు వారి బృందంతో గుమ్మడం కొత్తతండాకు చేరుకొని బావిలో ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న గుంట నక్కను తాళ్ల సాయంతో కాపాడి ఒడ్డుకు చేర్చారు. అనంతరం నక్కను వనపర్తి జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాలకు చేర్చి చికిత్స అందించారు. జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి ఆదేశానుసారం తిరుమలయ్య గుట్ట అటవీ ప్రాతంలో వదిలారు. ఇలాంటి ప్రాణులు ప్రమాదంలో ఉన్నట్లయితే వెంటనే తన సెల్ నంబర్ 99855 45526 కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులు గోపాల్, సందీప్, సాయి, దేవేందర్, నాగేష్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



అమరచింత: పట్టణానికి చెందిన వేదశ్రీ ఎంఎస్సీ అగ్రికల్చర్‌లో గోల్డ్ మెడల్ సాధించడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, బీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేష్‌రెడ్డి ఆదివారం విద్యార్థిని ఘనంగా సత్కరించారు. పట్టణానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు వైడూర్య, ఆదాం కుమార్తె వేదశ్రీ చెన్నైలోని కోయంబత్తూర్‌లో 2023–2024 విద్యా సంవత్సరానికి సంబంధించి అగ్రికల్చర్ విభాగంలో ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లో చదువులో ముందుకెళ్తూ పట్టణానికి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నాగభుషణంగౌడ్, శ్రీలస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసమే కరాటే

వనపర్తి: ఆత్మరక్షణ కోసమే కరాటేను నేర్చుకోవాలని ఫైటర్స్ షోటోఖాన్ కరాటే, దూ అసోసియేషన్ వ్యవస్థాపకుడు, మాస్టర్ వెంకటరమణ సూచించారు. ఫైటర్స్ షోటోఖాన్ కరాటే–దూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే విద్యార్థులకు బెల్ట్ పరీక్ష నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన యశ్వంత్ బ్లాక్ బెల్ట్, ప్రజ్వాల్, మాన్విత బ్రౌన్ బెల్ట్, రితన్యరెడ్డి, రన్విత్‌రెడ్డి, శ్రావణ్, నిఖిల్, ఆరాధ్య, జయవర్ధన్, ప్రణవ్, అవినాష్, లక్ష్మి చైత్ర, సాత్విక కలర్ బెల్టులు సాధించారని మాస్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు కరాటే చాలా అవసరమని, వారిలో శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంచుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు కిరణ్‌చారి, రాజ్‌కుమార్, రాములు పాల్గొన్నారు.





పాన్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో..



పెద్దమందడిలో..



కొత్తకోటలో..



ఖిల్లాఘనపురంలో..

అమరుల త్యాగం వృథా కానివ్వం

సాక్షి, నెట్‌వర్క్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగం వృథా కానివ్వమని ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లావ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి. ఆదివారం ఉదయం అన్ని కోర్టుల ఆవరణ, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రధాన కూడళ్లు, రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పూజలు చేశారు. అమరులకు నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, న్యాయమూర్తి శిరీష, తహసీల్దార్లు



వనపర్తిలో డీసీసీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ చేస్తున్న రాజేంద్రప్రసాద్, నాయకులు

రాజు, షేక్‌చాంద్‌పాషా, సుభాష్‌నాయుడు, శ్రీనివాసులు, అబ్రహం లింకన్, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, మురళి, లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ శివ, సీఐలు శివకుమార్, రాంబాబు, ఏడీఏ చంద్రశేఖర్, ఏఓలు షేక్ మున్నా, డాకేశ్వర్‌గౌడ్, సీఈఓలు బాలరాజు, రాఘవేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు మంజునాథ్‌రెడ్డి, నరేందర్, సురేష్, వేణు, శివకుమార్, వెంకటేశ్వర్లు, యుగేంధర్‌రెడ్డి, ఎంపీడీఓలు సుజాత, శ్రీనివాస్, సద్గుణ, రవీంద్ర, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, ఏపీఓలు వినయ్, ట్రాన్స్‌కో ఏఈలు నర్సింహులు, ఎంపీపీలు మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ రఘుప్రసాద్, బంగారు శ్రీనివాసులు, గుంత మౌనిక, కమలేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, చైర్‌పర్సన్లు గాయత్రి, మంగమ్మ, పి.సుఖేశిని, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కమిషనర్ ఎస్ఎన్ సూర్యకుమార్, పూర్ణ చందర్, పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, విండో అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి రఘు, డాక్టర్లు రాముడు, హరినాథ్‌రెడ్డి, ప్రియాంక, వెటర్నరీ అసిస్టెంట్ శివాజీ, డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీలతారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బీరయ్యయాదవ్, కదిరె రాములు, చంద్రశేఖర్ యాదవ్, కళ్యాణ్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు రాళ్ల కృష్ణయ్య, విశ్వేశ్వర్, పీజే బాబు, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, నాగభూషణం గౌడ్, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, భీమన్ననాయుడు ఉన్నారు.



ఆత్మకూర్‌లో..



శ్రీరంగాపురంలో..



కొత్తకోట సింగిల్‌విండో కార్యాలయంలో..



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



ఖిల్లాఘనపురంలో..



వీపనగండ్లలో..



వనపర్తి సీపీఐ కార్యాలయం వద్ద..



మదనాపురంలో..



పామాపురం పీఏసీఎస్ కార్యాలయంలో..



గోపాల్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో..



అమరచింత తహసీల్దార్ కార్యాలయంలో..

భగవద్గీతతోనే ఆధ్యాత్మిక చింతన



భగవద్గీత గ్రంథాలను ప్రచారం చేస్తున్న త్రైత సిద్ధాంత సేవాసమితి సభ్యులు

కొత్తకోట రూరల్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ముమ్మళ్లపల్లిలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గొప్ప వ్యక్తని, ఆధ్యాత్మికంలో చక్రవర్తి అని భగవద్గీత గ్రంథాలను చదివిన వారు చెబుతారన్నారు. అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత అనే సిద్ధాంతాలు హిందూ మతంతో ఉన్నాయని, వాటి యొక్క సంపూర్ణతను గురువు యోగీశ్వరులు ప్రతిపాదించారని తెలిపారు. భగవద్గతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యాయనం నందు 16వ శ్లోకంలో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి 17వ శ్లోకంలో పురుషోత్తముడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల విధానంలో వివరించడంతో చాలా గొప్పగా త్రైత సిద్ధాంత భగవద్గీతలో వివరంగా రాశారన్నారు. భగవద్గీతను చదివిన వారు ధన్యులన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, పురుషోత్తం, శేఖర్‌రెడ్డి, శివ, జహంగీర్, వేణు, రాములు, మహేశ్వరి, పద్మ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

ఖిల్లాఘనపురం: రక్తదానం మహాదానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరో వ్యక్తి ప్రాణాలను కాపాడాలని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎస్ఎల్ మురళీకృష్ణ ప్రారంభించారు. గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు



రక్తదానం చేస్తున్న యువకులు

తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మందికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తం అందించామని పేర్కొన్నారు. ఆదివారం 30 యూనిట్ల రక్తం సేకరించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవితేజ, రాచాల నాగనరసింహ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్తకోట రూరల్: 17ఏళ్ల వయస్సులో విడిపోయిన వారు 31ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకుని ఆనందోత్సవంలో మునిగిపోయారు. ఒకరి యోగక్షేమా లు తెలుసుకొని సంబరపడ్డారు. 1992–93 విద్యా సంవత్సరంలో పెద్దమందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం' నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇక నుంచి అందరం కలిసి కష్టసుఖాల్లో భాగస్వాములై ఒకరికొకరు అండగా ఉండాలని తీర్మానించుకున్నారు. అంతకు ముందు తమకు చిన్నప్పుడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు శివరాజలింగం, ఎస్.కృష్ణయ్య, సత్యనారాయణశెట్టిని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరు కలిసేందుకు కృషి చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులు జీఎస్.గోపాల్‌యాదవ్, కావలి విష్ణు, రాధాకృష్ణ, బొందల కృష్ణయ్య యాదవ్‌లను తోటి స్నేహితులు అభినందించి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సూర ప్రభాకర్, జి.రాములు, దత్తుల్‌రెడ్డి, అశోక్ గౌడ్, సలీమ్, కుర్మయ్య, విజయ్, రామకృష్ణ, రమే ష్, మహేష్, సుజాత, కవిత, కృష్ణవేణి, భా గ్యలక్ష్మి, జహేదర్‌బేగం, నాగలక్ష్మి, ప్రవీణ ఉన్నారు.

ఆరు దశాబ్దాల కల నెరవేరింది

వీపనగండ్ల: ఆరు దశాబ్దాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియాగాంధీ చొరవతోనే సాకారమయ్యిందని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, రాష్ట్ర దివ్యాంగుల సంఘం నాయకుడు మోహన్, కల్వరాల నర్సింహ అన్నారు. ఆదివారం సంగినేనిపల్లి, కల్వరాల, వీపనగండ్ల తదితర గ్రామాల్లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనవంతు బాధ్యతగా మంత్రి పదవికి జూపల్లి కృష్ణారావు రాజీనామా చేసి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

పేదల కోసం పనిచేస్తా



మాట్లాడుతున్న సివిల్స్ ర్యాంకర్ దోనూరు అనన్యరెడ్డి

అడ్డాకుల: కలెక్టర్ కావాలన్న తన కోరిక నెరవేరినందుకు ఆనందంగా ఉందని.. కలెక్టర్‌గా పేదల కోసం పనిచేస్తానని సివిల్స్ మూడో ర్యాంకర్ దోనూరు అనన్యరెడ్డి అన్నారు. ఆమె స్వగ్రామమైన అడ్డాకుల మండలం పొన్నకల్‌లో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనన్యరెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరిస్తానని తెలిపారు. పేదల బాగుకు నిరంతరం శ్రమిస్తానన్నారు. అంకితభావంతో పనిచేసి, తన సొంతూరికి మంచి పేరు తెస్తానని అన్నారు. ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. సివిల్స్‌లో అనన్యరెడ్డి మూడో ర్యాంకు సాధించి, పొన్నకల్‌కు జాతీయ స్థాయిలో పేరు తీసుకొచ్చారని కొనియాడారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఆమెతో పాటు తల్లిదండ్రులు మంజుల, సురేష్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ కోఆప్షన్ మహిమూద్, బీజేపీ నాయకుడు కొండా ప్రశాంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాఘవేందర్‌గౌడ్, కల్పన, జగదీశ్వర్, లింగారెడ్డి, విజయకుమార్‌రెడ్డి, అనంతరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కృషి



సైదులును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వీపనగండ్ల/కొత్తకోట రూరల్: కొత్తకోట పట్టణంలో నిర్వహిస్తున్న వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆవుల సైదులు ఇటీవల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. పాఠశాల ఆవరణలో ఆదివారం కళాశాల ప్రిన్స్‌పాల్‌తో పాటు సహ ఉపాధ్యాయులు సైదులును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఎస్సీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ.. వారు ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఏళ్లుగా గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర సంఘం బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఆయన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్, వైస్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు ఫాతిమా, మాధవి, లలిత, శివకుమారి, జ్యోతిర్మయి, నరేందర్, శేఖర్, ఉపేందర్, అన్వర్, శ్రీనివాసులు, రవికుమార్, మహేష్, చెన్నయ్యచారి పాల్గొన్నారు.

మొక్కజొన్న మొలకలు తిని పశువులు మృత్యువాత

చిన్నంబావి: మండలంలోని అయ్యవారిపల్లిలో విషపు మొక్కలు తిని పశువులు మృత్యువాత పడ్డాయి. వివరాల్లోకి వెళ్తే మండలంలోని అయ్యవారిపల్లికి చెందిన సుంకన్న, మేకల మద్దిలేటి, జమ్ములయ్య, కృష్ణయ్యలకు చెందిన నాలుగు బర్రెలు, ఒక ఆవు గ్రామ సమీపంలో ఉన్న పొలాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటను మేశాయి. అప్పుడు మొలిచిన లేత మొక్కలు కావడంతో అది విషంగా మారి 5 పశువులు పశువులు మృత్యువాత పడ్డాయని, పది పశువులకు చికిత్స అందించామని పశువైద్యాధికారి గంగరాజు తెలిపారు. ఈ వర్షాలకు పంట పొలాల్లో మొలకెత్తిన మొక్కజొన్న పంటను పశువులు తినడం వల్ల అది విషంగా మారుతుందని రైతులు జాగ్రత్త పడాలని సూచించారు.

వాడవాడలా బీఆర్‌ఎస్ సంబురాలు

కొత్తకోట రూరల్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో కొత్తకోట పట్టణ కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్, బాబురెడ్డి, అయ్యన్న, గాడీల ప్రశాంత్, జగన్‌మోహన్‌రెడ్డి, రాములుయాదవ్, డైరెక్టర్ భాస్కర్, అద్వానీ శ్రీను, రాజుయాదవ్, మహేష్, వికాస్ తదితరులు ఉన్నారు.

అమరచింత: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలవడంతో పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నేతృత్వంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ రహదారిపై బాణాసంచా కాల్చి మిఠాయిలను పంచిపెడుతూ సంతోషాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనతికాలంలోనే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు.

పాన్‌గల్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి విజయం సాధించడంపై ఆదివారం మండల కేంద్రంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులను ఎంత ప్రలోభపెట్టిన పార్టీని మోసం చేయకుండా బీఆర్‌ఎస్ అభ్యర్థికే ఓటు వేయడంతోనే విజయం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ బాలరాజు, ధర్మారెడ్డి, వెంకటయ్యనాయుడు, రాంచందర్‌రావు, బలవర్ధన్‌రెడ్డి, దశరథనాయుడు, భాస్కర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, గోపాల్, నవీన్‌రెడ్డి, హన్మంతు, యాదగిరి పాల్గొన్నారు.



కొత్తకోటలో సంబరాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు

మదనాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలపొందడంతో ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంనారాయణ, బాలకృష్ణ, సత్యంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంతో ఎంపీపీ కృష్ణానాయక్, మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. బస్టాండు ప్రాంతంలో స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో వెంకటేష్, గోపాల్, అంజనేయులుగౌడు, గొడుగు సత్యం, బుచ్చిబాబు గౌడు, రాంచంద్రి తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..